# వర్షాకాలంలో స్క్రీన్ పెట్టుకుంటే ఏమవుతుంది.?

## చర్మం పాడవకుండా ఉండాలంటే ఇలా చేయండి..

వర్షాకాలం రాగానే వాతావరణం చల్లబడిపోతుంది. ఆకాశం నిండా నల్లటి మేఘాలు కమ్ముకుని ఉండటం వల్ల చాలా మంది తమ సన్‌స్క్రీన్‌ను పక్కన పెట్టేస్తుంటారు. ఎండ లేనప్పుడు సన్‌స్క్రీన్ ఎందుకులే అనుకోవడం మనం చేసే అతిపెద్ద పొరపాటు. చర్మ నిపుణుల సూచనల గురించి తెలుసుకుందాం..





వర్షాకాలం ప్రారంభం కాగానే చాలా మంది తమ రోజువారీ చర్మ సంరక్షణ దినచర్య నుండి సన్‌స్క్రీన్‌ను పక్కన పెట్టేస్తుంటారు. ఆకాశం మేఘావృతమై, ఎండ లేనప్పుడు సన్‌స్క్రీన్ ఎందుకులే అని అనుకోవడం సర్వసాధారణం. అయితే సన్‌స్క్రీన్ అనేది కేవలం ఎండ రోజుల్లో మాత్రమే వాడేది కాదని, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి అన్ని కాలాల్లోనూ వాడాల్సిన అత్యవసర రక్షణ కవచమని చర్మవ్యాధి నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆకాశంలో మేఘాలున్నా, వర్షం పడుతున్నా సన్‌స్క్రీన్‌ను ఎందుకు అస్సలు స్కిప్ చేయకూడదో.. ఈ వర్షాకాలంలో ఎలాంటి సన్‌స్క్రీన్‌ను ఎంచుకోవాలో ఇప్పుడు చూద్దాం..

మేఘాలను చీల్చుకుంటూ వచ్చే ముప్పు..

అమెరికన్ అకాడమీ ఆఫ్ డెర్మటాలజీ ప్రకారం.. సూర్యుడి నుండి వచ్చే హానికరమైన ఖఎ కిరణాలు దాదాపు 80 శాతం వరకు మేఘాలను సైతం ఛేదించుకుని భూమిని చేరగలవు. కాబట్టి బయట వాతావరణం చల్లగా ఉన్నప్పటికీ, ఈ కిరణాల ప్రభావం మన చర్మంపై నిరంతరం ఉంటుంది. సన్‌స్క్రీన్ వాడకపోవడం వల్ల చర్మంపై సన్నని గీతలు, ముడతలు రావడం, చర్మం రంగు మారడం, ఎండదెబ్బ వంటి సమస్యలు తలెత్తుతాయి. అందుకే వాతావరణంతో సంబంధం లేకుండా ప్రతిరోజూ సన్‌స్క్రీన్ రాయడం తప్పనిసరి.

వర్షాకాలానికి ఎలాంటి సన్‌స్క్రీన్‌ను ఎంచుకోవాలి?

ఈ సీజన్‌లో మార్కెట్లో దొరికే ఏ సన్‌స్క్రీన్ పడితే అది వాడటం కంటే, మీ చర్మ రకానికి సరిపోయేలా కొన్ని విషయాలు గమనించాలి. బ్రాడ్ స్పెక్ట్రమ్: సూర్యుడి నుండి వచ్చే ఖవా, ఖఎదీ.. ఈ రెండు రకాల హానికర కిరణాల నుండి రక్షణ ఇచ్చే బ్రాడ్-స్పెక్ట్రమ్ సన్‌స్క్రీన్‌ను మాత్రమే ఎంచుకోండి. కనీసం శ్రాఖీ 30: వర్షాకాలంలో కూడా కనీసం 30 లేదా అంతకంటే ఎక్కువ ఉన్న సన్‌స్క్రీన్‌ను వాడటం ఉత్తమం. వాటర్ రెసిస్టెంట్: వర్షంలో తడిసినా లేదా హ్యూమిడిటీ వల్ల చెమటలు పట్టినా సన్‌స్క్రీన్ కొట్టుకుపోకుండా ఉండటానికి నీటి నిరోధకత కలిగిన దానిని ఎంచుకోవడం ప్రయోజనకరం. చర్మ రకాన్ని బట్టి మీది జిడ్డు చర్మం అయితే తేలికపాటి జెల్ లేదా మ్యాట్ ఫినిష్ సన్‌స్క్రీన్‌ను ఎంచుకోండి. ఒకవేళ పొడి చర్మం అయితే మాయిశ్చరైజింగ్ సన్‌స్క్రీన్‌ను ఉపయోగించడం మంచిది.

సన్‌స్క్రీన్ రాసేటప్పుడు తీసుకోవాల్సిన 4 జాగ్రత్తలు..

ముందుగానే రాయండి: ఇల్లు వదిలి బయటకు వెళ్లే దానికి కనీసం 15 నుండి 20 నిమిషాల ముందే సన్‌స్క్రీన్‌ను రాసుకోవాలి. దీనివల్ల అది చర్మంలోకి పూర్తిగా ఇంకి, సరైన రక్షణ ఇస్తుంది. ఈ భాగాలను మర్చిపోకండి: కేవలం ముఖానికి మాత్రమే కాకుండా.. బయటకు కనిపించే మెడ, చెవులు, చేతులకు కూడా సన్‌స్క్రీన్‌ను తప్పకుండా అప్లై చేయాలి. మళ్లీ రాసుకోవడం: మీరు ఎక్కువ సమయం బయట గడుపుతున్నా లేదా వర్షానికి ముఖాన్ని తరచుగా తుడుచుకుంటున్నా, ప్రతి 2-3 గంటలకొకసారి సన్‌స్క్రీన్‌ను మళ్లీ రాసుకోవడం ముఖ్యం. ఇంట్లో ఉన్నా తప్పనిసరి కిటికీల గుండా కూడా ఖఎ కిరణాలు లోపలికి వచ్చే అవకాశం ఉన్నందున, ఇంట్లోనే ఉన్నప్పటికీ రోజువారీ అలవాటుగా దీనిని రాసుకోవడం మంచిది. కాగా చర్మ సౌందర్యం, ఆరోగ్యం అనేది వాతావరణాన్ని బట్టి మారకూడదు. కాబట్టి వర్షం పడుతోందని సన్‌స్క్రీన్‌ను అశ్రద్ధ చేయకుండా, ప్రతిరోజూ క్రమం తప్పకుండా ఉపయోగిస్తూ మీ చర్మాన్ని మెరిసేలా ఉంచుకోండి.

# ఎదుటివారి చూపును బట్టి అబద్ధం చెప్తున్నారో..

## నిజం చెప్తున్నారో ఇలా కనిపెట్టండి

కళ్లు మన మనసుకు అద్దం లాంటివి అని పెద్దలు అంటారు. మనం నోటితో చెప్పలేని ఎన్నో విషయాలను మన చూపులు తేలికగా బయటపెట్టేస్తాయి. అయితే ఎవరితోనైనా మాట్లాడుతున్నప్పుడు వారు మీ కళ్లలోకి చూడకుండా పక్కకో, కిందకో చూస్తుండటం ఎప్పుడైనా గమనించారా? సైకాలజీ ప్రకారం ఇలా ఐ కాంటాక్ట్ అవాయిడ్ చేయడం వెనుక వారి వ్యక్తిత్వం గురించి తెలుసుకుందాం..



మనుషుల మనస్సును, వారి ప్రవర్తనను అర్థం చేసుకోవడం ఒక పెద్ద కళ. చాలాసార్లు మనం ఎవరితోనైనా మాట్లాడుతున్నప్పుడు.. వారు మన కళ్లలోకి చూడకుండా చూపు తిప్పుకోవడం గమనిస్తూ ఉంటాం. సాధారణంగా దీనిని ఎదుటివారి నిర్లక్ష్యంగా భావిస్తారు. కానీ సైకాలజీ ప్రకారం మాట్లాడేటప్పుడు కళ్లలోకి చూడకపోవడం వెనుక వారి మానసిక స్థితి, వ్యక్తిత్వానికి సంబంధించిన ఎన్నో ఆసక్తికరమైన రహస్యాలు దాగి ఉన్నాయి. “మాటలు చెప్పలేని ఎన్నో విషయాలను మన కళ్లు సులభంగా చెప్పేస్తాయి” అని బాడీ లాంగ్వేజ్ నిపుణులు చెబుతుంటారు. మరి ఒక వ్యక్తి మీతో మాట్లాడుతున్నప్పుడు ఐ కాంటాక్ట్ ఎందుకు అవాయిడ్ చేస్తారు? అనేది తెలుసుకుందాం..

ఆత్మవిశ్వాసం, నమ్మకం లేకపోవడం

మనస్తత్వశాస్త్రం ప్రకారం.. సహజంగా సిగ్గుపడే స్వభావం ఉన్నవారు లేదా ఆత్మవిశ్వాసం తక్కువగా ఉన్న వ్యక్తులు ఎదుటివారి కళ్లలోకి చూసి మాట్లాడటానికి చాలా ఇబ్బంది పడతారు. కళ్లలోకి నేరుగా చూస్తే తమలో ఉన్న కంగారు, భయం ఎదుటివారికి తెలిసిపోతుందేమోనని వారు ఆందోళన చెందుతారు. ఇలాంటి వారు మాటలతో మేనేజ్ చేయడానికి ప్రయత్నించినప్పటికీ, వారి చూపు మాత్రం కిందకే ఉంటుంది.

అబద్ధం చెప్పడం లేదా రహస్యాలు దాచడం

ఎవరైనా ఒక వ్యక్తి అబద్ధం చెబుతున్నప్పుడు లేదా మీ దగ్గర ఏదైనా విషయాన్ని దాస్తున్నప్పుడు నేరుగా కళ్లలోకి చూడటానికి అస్సలు సాహసించరు. తాము దొరికిపోతామనే భయం వారిలో స్పష్టంగా కనిపిస్తుంది. అలాగే ఏదైనా తప్పు చేసినప్పుడు కలిగే నేరభావన వల్ల కూడా కళ్లు కలపకుండా చూపు పక్కకు తిప్పుకుంటారు. తమ కళ్లు ఎక్కడ నిజాన్ని బయటపెట్టేస్తాయోనన్న భయం వారిలో ఉంటుంది.

సంభాషణపై ఆసక్తి లేకపోవడం

మీరు మాట్లాడుతున్నప్పుడు ఒక వ్యక్తి నిరంతరం పక్కకు చూస్తున్నా లేదా వాచ్, ఫోన్ వంక చూస్తున్నా.. వారికి మీరు చెప్పే విషయాలపై అస్సలు ఆసక్తి లేదని అర్థం. వారు తీవ్రమైన విసుగుకు గురవుతున్నారని, ఎలాగైనా ఆ సంభాషణను ముగించుకుని అక్కడి నుండి వెళ్ళిపోవాలని అనుకుంటున్నారని వారి చూపులు స్పష్టం చేస్తాయి.

మానసిక వేదన, అశాంతి

ఒక వ్యక్తి మానసికంగా తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నప్పుడు, విచారంగా ఉన్నప్పుడు లేదా ఏదైనా సమస్యతో కలత చెందినప్పుడు ఒకే విషయంపై దృష్టి పెట్టడం వారికి కష్టమవుతుంది. అటువంటి పరిస్థితిలో వారు మీతో మాట్లాడుతున్నప్పటికీ, వారి చూపు నిలకడగా ఉండదు. ఇది వారు లోలోపల ఏదో ఒక ఆలోచనలో గాఢంగా నిమగ్నమై ఉన్నారనే దానికి సంకేతం. కాగా ఎదుటివారి చూపులను సరిగ్గా గమనించడం ద్వారా.. వారు మీతో నిజాయితీగా మాట్లాడుతున్నారా లేదా ఏదైనా దాస్తున్నారా అనేది సులభంగా కనిపెట్టవచ్చు.

# కల్తీ జీలకర్రతో జాగ్రత్త..

## అసలైన దాన్ని ఇంట్లోనే ఇలా కనిపెట్టండి.. సూపర్ టిప్స్ ఇవే..

మన వంటకాల్లో పోపు పెట్టాలన్నా, జీర్ణక్రియ బాగుండాలన్నా జీలకర్ర ఉండాల్సిందే. అయితే వంటల రుచిని, ఆరోగ్యాన్ని పెంచే ఈ జీలకర్రపై ఇప్పుడు కల్తీ ముఠాల కన్ను పడింది. లాభాల కోసం మార్కెట్లో కృత్రిమ రంగులు, రసాయనాలు కలిపిన నకిలీ జీలకర్రను విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. మరి, మనం వాడుతున్న జీలకర్ర స్వచ్ఛమైనదేనా కాదా అని ఇంట్లో ఎలా కనిపెట్టాలో తెలుసుకుందాం.. భారతీయ వంటకాలలో జీలకర్రకు ఎంతటి ప్రాధాన్యత ఉందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. కేవలం పోపు పెట్టడానికే కాదు.. జీర్ణక్రియను మెరుగుపరిచే ఆరోగ్య కషాయాల వరకు దాదాపు అన్నింటిలోనూ జీలకర్రను విరివిగా ఉపయోగిస్తాం. అయితే ఇటీవలి కాలంలో మార్కెట్లో కల్తీ ముఠాల ఆగడాలు ఎక్కువైపోయాయి. లాభాల కోసం నకిలీ, కృత్రిమ రంగులు, రసాయనాలు కలిపిన జీలకర్రను మార్కెట్లోకి వదులుతున్నారు. ఇలాంటి కల్తీ జీలకర్ర వంటల రుచిని పాడు చేయడమే కాకుండా, మీ కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది.

# బరువు తగ్గాలని డైటింగ్ చేస్తున్నారా ఈ విషయాలు తప్పక తెలుసుకోవాల్సిందే!

## విపరీతమైన డైటింగ్ తో ప్రమాదం మరణానికి కూడా దారితీస్తుందంటున్న నిపుణులు



అందంగా, నాజూగ్గా కనిపించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ఇందులో భాగంగా సమతులాహారం తీసుకోవడం, వ్యాయామం లాంటివి చేస్తుంటారు. అయితే, కొంతమంది మాత్రం ఆహారాన్ని తూకం వేసుకుని తింటుంటారు. మరికొందరు అవి వద్దు, ఇవి తినొద్దని లేనిపోని నిబంధనలు పెట్టుకుంటారు. ఈ క్రమంలో తినే తిండి విషయంలో శ్రద్ధ అవసరమే కానీ, అది అతిగా మారితే విపరిణాలు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా కొలత పెట్టి తినే వారిలో ఎలాంటి సమస్యలు వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం! ఈ రోజుల్లో శరీర ఆకృతిపై, ఆరోగ్యంపై శ్రద్ధ పెరుగుతోంది. ఈ క్రమంలో చాలా మంది వివిధ రకాల ఆహార నియమాలు పాటిస్తున్నారు. కొంతమంది నిపుణుల సూచనలతో డైటింగ్ చేస్తుంటే, ఇంకొంతమంది యూట్యూబ్, ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్ లాంటి వాటిలో చూసి అమలు చేస్తున్నారు. ఆరోగ్యకరమైన ఆహారం తినాలనే భావన మంచిదే కానీ, కొందరిలో ఆ స్పృహ అదుపు తప్పుతోంది. ఆ ఆలోచన ఇంతలంతలై అది కఠినమైన నియమంగా మారి ఆరోగ్యానికి హానికరం అవుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తింటే ఏమవుతుందోనని ఆలోచిస్తూ ఉండడం ప్రపంచ వ్యాప్తంగా ఓ రుగ్మతగా మారుతోందని చెబుతున్నారు. ఈ పరిస్థితిని ఈటింగ్ డిజార్డర్ అంటారు. దీనివల్ల గుండె, మూత్రపిండాల సమస్యల వంటి ఆరోగ్య సమస్యలు, లేదా కొన్నిసార్లు మరణం కూడా సంభవించవచ్చని పేర్కొంది.

అతి సర్వత్ర వర్జయేత్ :

అస్తవ్యస్తమైన ఆహారపు అలవాట్లు, తిండి విషయంలో మితిమీరిన శ్రద్ధ.. రెండూ హాని చేస్తాయంటున్నారు నిపుణులు. దీర్ఘకాలిక డైటింగ్ లేదా అతిగా తినడం. చాలా కాలం ఒకే పదార్థాన్ని తినడం, తింటూ ఆందోళనకు, అపరాధ భావనకు గురికావడం, బలవంతపు వ్యాయామం ఇవన్నీ ఆరోగ్యానికి నష్టం కలిగిస్తాయని చెబుతున్నారు. కొన్ని సార్లు ఇవి ప్రాణాంతకం కూడా కావచ్చని హెచ్చరిస్తున్నారు. మరీ, సూత్ర బద్ధంగా తినాలనే ధ్యాసతో కొన్ని పదార్థాలకు పూర్తిగా దూరమవడం వల్ల విటమిన్ల కొరత తలెత్తుతుందని పేర్కొంటున్నారు. బరువు మరీ ఎక్కువగా తగ్గి కొత్త సమస్యలకు కారణం కావచ్చని తెలియజేస్తున్నారు.

ఈ రెండూ ప్రమాదమే :

రెస్ట్రిక్టివ్ ఫుడ్ ఇన్ టేక్ డిజార్డర్ ఈ సమస్య ప్రధాన లక్షణం తిండిపై ఆసక్తి ఉండదని పేర్కొంది. ఈ డిజార్డర్ బాధపడుతున్నవారు కొన్ని రకాల ఆహారాలకు పూర్తిగా దూరమవుతారని నిపుణులు చెబుతున్నారు. కొన్ని మాత్రమే తినడానికి ఇష్టపడతారని తెలియజేస్తున్నారు. ఇది చిన్నతనంలోనే మొదలవుతుందట. దీనివల్ల వీరిలో చాలా మందికి పోషకాహార లోపాలు తలెత్తుతాయని పేర్కొంది.

అనోరెక్సియా నెర్వోసా :

ఈ సమస్య ఉన్నవారు బరువు పెరుగుతామనే భయంతో, శరీరాకృతిపై అధిక స్పృహతో భోజనం విషయంలో అతి జాగ్రత్తలు తీసుకుంటారని నిపుణులు చెబుతున్నారు. తక్కువ తినాలి, లేదా పూర్తిగా మానెయ్యాలని అనుకుంటారట. దీర్ఘకాలంలో ఇది మరీ తీవ్రమైన అలవాటుగా మారి ఆయా ఆహార పదార్థాలపై విరక్తి పెరుగుతుందని తెలియజేస్తున్నారు. కొందరైతే ఆహారాన్ని చూడగానే వాంతి చేసుకోవడం, ఇతర ఆహార రుగ్మతల వంటి అస్తవ్యస్తమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహిస్తుందని పేర్కొంది. ఈ క్రమంలో ఆహారం విషయంలో అతి జాగ్రత్త తీసుకునే అలవాటు 50 ఏళ్లు పైబడిన వాళ్లలో ఎక్కువగా కనిపిస్తోందని అధ్యయనాలు చెబుతున్నాయి. వీరితో పాటు సన్నగా, నాజూగ్గా ఉండాలనుకునే యువతలో మరీ ఎక్కువగా యువతుల్లో తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఇలా ఉంటే సమస్యే :

కొన్ని ఆహార పదార్థాలను మంచివి/చెడ్డవి అని ముద్రవేయడం. వాటికి కఠినమైన నియమాలను పెట్టుకోవడం చెడ్డ ఆహారం తిన్నామన్న ఆందోళన, అపరాధభావం పెరిగిపోవడం, కుంగుబాటుకు గురవడం. ఆహార నిబంధనలను ఉల్లంఘిస్తామనే భయంతో సామాజిక కార్యక్రమాలకు దూరంగా ఉండడం. బయట ఎక్కడ భోజనం చేయకపోవడం ఆహారం గురించి ఆలోచించడానికి, ప్రణాళిక వేయడానికి, పరిశోధించడానికి ఎక్కువ సమయం కేటాయించడం తినడాన్ని ఆస్వాదించలేక ఒత్తిడికి గురికావడం, పరిమితులు ఎక్కువగా పెట్టుకోవడం ఇవన్నీ ఈటింగ్ డిజార్డర్ లక్షణాలని నిపుణులు చెబుతున్నారు. ఇలా ఉన్నప్పుడు అవసరమైతే డాక్టర్లు సలహాలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# అధికారుల నిర్లక్ష్యమే అక్రమ నిర్మాణాలకు అండా..?

## హైటెన్షన్ విద్యుత్ తీగల కింద యథేచ్ఛగా షెడ్డు నిర్మాణం!

-నోటీసులు జారీ చేసినా ఆగని నిర్మాణ పనులు

- ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని అవకాశంగా మలుచుకున్న నిర్మాణదారుడు?

- మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయానికి గండి


- ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన అక్రమ నిర్మాణం



ఎల్బీనగర్, దిక్సూచి : చట్టాలు సామాన్యులకేనా..? అధికారుల హెచ్చరికలు, నోటీసులు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయా..? అనే సందేహాలు ఎల్బీనగర్ సర్కిల్ పరిధిలోని హస్తినాపురం డివిజన్‌లో చోటుచేసుకుంటున్న పరిణామాలను చూస్తే కలుగుతున్నాయి. పిండి పుల్లారెడ్డి గార్డెన్ పక్కనే హైటెన్షన్ విద్యుత్ తీగల కింద ఎలాంటి అనుమతులు లేకుండా భారీ షెడ్డు నిర్మాణం కొనసాగుతుండగా, సంబంధిత అధికారులు అక్రమ నిర్మాణమంటూ నోటీసులు జారీ చేసినప్పటికీ నిర్మాణ పనులు మాత్రం ఏమాత్రం ఆగకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో అధికారులు పూర్తిగా నిమగ్నమై ఉండటాన్ని అవకాశంగా మలుచుకున్న నిర్మాణదారుడు, రోజురోజుకూ నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణకు దూరంగా ఉండడాన్ని ఆసరాగా తీసుకొని అక్రమ నిర్మాణాన్ని పూర్తి చేసే ప్రయత్నం జరుగుతోందని వారు చెబుతున్నారు. ఇప్పటికే అక్రమ నిర్మాణమని నోటీసులు జారీ చేసిన తర్వాత కూడా పనులు ఆగకపోవడం అధికార యంత్రాంగం పనితీరుపై సందేహాలు రేకెత్తిస్తోంది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారా? లేక మరెవరి ఒత్తిళ్ల కారణంగా చర్యలు నిలిచిపోయాయా? అనే చర్చ స్థానికంగా సాగుతోంది. అనుమతులు లేకుండా నిర్మాణం కొనసాగితే మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్‌కు రావాల్సిన అనుమతి రుసుములు, ఇతర పన్నుల రూపంలో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అక్రమ నిర్మాణాలు పెరుగుతున్నా సంబంధిత అధికారులు సమయానికి స్పందించకపోవడం వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ వ్యవహారంపై పట్టణ ప్రణాళిక పర్యవేక్షక అధికారిని ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

# ప్రాణాంతక క్యాన్సర్ ‘మైలోమా’ ఈ లక్షణాలు కనిపిస్తే జాగ్రత్త!

## ముందుగానే గుర్తించి అలర్ట్ కావాలంటున్న నిపుణులు



మైలోమా అనేది ఓ ప్రమాదకర బ్లడ్ క్యాన్సర్. దీన్ని మల్టీపుల్ మైలోమా అని కూడా పిలుస్తారు. ఈ వ్యాధి ఎముక లోపల ఉండే మజ్జపై ప్రభావితం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. దీన్ని ఆలస్యంగా గుర్తిస్తే ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో మైలోమా లక్షణాలు ఏంటి ఎలా గుర్తించాలి దీని నివారణకు అందుబాటులో ఉన్న చికిత్సలు ఏంటి? లాంటి విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం!

మైలోమా అంటే :

మైలోమా అనేది ఒక రకమైన రక్త క్యాన్సర్. ఇది ఎముక మజ్జలోని ప్లాస్మా కణాల నుంచి ఉత్పన్నమయ్యే ఒక ప్రమాదకరమైన వ్యాధి అని నిపుణులు చెబుతున్నారు. నిజానికి, ఈ ప్లాస్మా కణాలు మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచి, ఇన్ఫెక్షన్లపై పోరాడే తెల్ల రక్తకణాలలో ఒక ముఖ్యమైనవి అని అంటున్నారు. అయితే, ఇవి క్యాన్సర్ కణాలుగా మారినప్పుడు అనియంత్రితంగా పెరిగిపోతాయని పేర్కొంటున్నారు. ఫలితంగా, ఇవి ఎముక మజ్జలో చేరి ఆరోగ్యకరమైన ఎర్ర రక్తకణాలు, తెల్ల రక్తకణాలు, ప్లేట్‌లెట్ల సహజ ఉత్పత్తిని తీవ్రంగా దెబ్బతీస్తాయని వివరిస్తున్నారు.

లక్షణాలు :

మైలోమా వ్యాధి లక్షణాలు మొదట్లో స్పష్టంగా కనిపించవట. కానీ, తరచు అలసటగా, బలహీనంగా అనిపిస్తుందని ఝఎశీఎశ్రీఅఅ-అఎపేర్కొంది. ఎముకలు నొప్పి పెడుతూ ఉంటాయంటున్నారు. ముఖ్యంగా, వెన్నెముక, నడుము, పక్కటెముకల్లో నొప్పి వస్తుందని పేర్కొంటున్నారు. రక్తహీనత వల్ల తల తిరగడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తరచూ జ్వరం రావడం వంటివి జరుగుతూ ఉంటాయని తెలియజేస్తున్నారు. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్లులను సంప్రదించాలని సూచిస్తున్నారు. ఈ క్రమంలో మైలోమా క్యాన్సర్ రావడానికి ప్రత్యేకమైన కారణాలు లేవని చెబుతున్నారు. కానీ, కొన్ని సందర్భాల్లో ఈ వ్యాధి వారసత్వంగాను లేదంటే జన్యువుల మ్యూటేషన్ వల్ల కూడా వచ్చే అవకాశం ఉందని తెలియజేస్తున్నారు. మైలోమా క్యాన్సర్?ను పూర్తిగా నివారించే చికిత్స ఇప్పటి వరకు అందుబాటులో లేదట. కానీ, దీన్ని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే నియంత్రణలో ఉంచుకోవచ్చంటున్నారు నిపుణులు. శరీరంలో మీకు ఏవైనా మార్పులు కనిపిస్తే వెంటనే సంబంధిత డాక్టర్లను సంప్రదించాలని సూచిస్తున్నారు. రక్త పరీక్షలు, ఎముక మధ్య వంటి పరీక్షల ద్వారా మైలోమాను గుర్తించవచ్చని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో మైలోమా తీవ్రమైనది కానీ, టైంకి గుర్తిస్తే మాత్రం ఎక్కువ కాలం ఆరోగ్యంగా జీవించవచ్చని పేర్కొంటున్నారు.

ఒకవేళ పేషెంట్‌కు మల్టిపుల్ మైలోమా అని నిర్ధారణ అయితే, మొదటి లైన్ ప్రామాణిక చికిత్సగా కీమోథెరపీని అందిస్తారు. అయితే, ఈ మైలోమా కొన్నిసార్లు ఎముక మజ్జ అంతటా కాకుండా, కేవలం ఒకే ఒక ఎముకలో మాత్రమే కేంద్రీకృతమై ఉంటుంది. దీన్ని’ప్లాస్మాసైటోమా’ అంటారు. అలాంటప్పుడు మనం ‘రేడియేషన్ థెరపీ’ ఇవ్వవచ్చు. ఒకవేళ మైలోమా అనేది మల్టిపుల్ సైట్స్ లేదా ఎముకల్లో విస్తరించి ఉన్నా, లేదా రక్తంలో మైలోమా ప్రోటీన్ ఉన్నా అది మల్టిపుల్ మైలోమా కిందకు వస్తుంది. కాబట్టి, ప్రాథమికంగా రేడియేషన్ అవసరం ఉండదు. కానీ, కొంతమంది తీవ్రమైన ఎముక నొప్పితో బాధపడుతుంటారు. వారికి ‘స్టెరాయిడ్స్’ ప్రారంభించిన మొదటి 48 గంటల్లోనే నొప్పి తగ్గిపోతుంది. ఒకవేళ స్టెరాయిడ్స్ ఇచ్చినప్పటికీ నొప్పి తగ్గకపోతే, ఆ నిర్దిష్టమైన భాగంలో నొప్పి నివారణ కోసం రేడియేషన్ ట్రీట్‌మెంట్ చేయాలి-డా. పద్మజ లోకిరెడ్డి, హెమటాలజిస్ట్

మూలకణ మార్పిడి :

మూలకణాలు అనేవి ఎముక మజ్జ లేదా రక్తంలో ఉండే ప్రత్యేక కణాలు. ఇవి ఆరోగ్యకరమైన కొత్త ప్లాస్మా కణాలను ఉత్పత్తి చేయడంలో సహాయపడతాయి. ఈ చికిత్స ద్వారా శరీరంలో దెబ్బతిన్న లేదా అనారోగ్యకరమైన మూల కణాల స్థానంలో ఆరోగ్యకరమైన కణాలతో భర్తీ చేస్తారు.

కీమోథెరపీ :

కీమోథెరపీ మందులు అసాధారణ ప్లాస్మా కణాల సంఖ్యను తగ్గిస్తాయి. మూలకణాల మార్పిడి చేయించుకోవాలనుకుంటే, దానికి ముందు కచ్చితంగా కీమోథెరపీ చేయించుకోవాల్సి ఉంటుంది.

ఇమ్యునోథెరపీ :

ఈ చికిత్స రోగనిరోధక వ్యవస్థ క్యాన్సర్?తో పోరాడే కణాలను ఎక్కువగా అభివృద్ధి చేసుకోవడానికి సహాయపడుతుంది. కొత్త చికిత్సలను పరీక్షించే క్లినికల్ ట్రయల్స్?లో థెరపీ అనే ప్రత్యేక విధానం అద్భుతమైన ఫలితాలను ఇచ్చిందట. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ,

Printed , Published and Owned by POLAGONI ALIVELU, and Printed at Smilys Online, 6-7-48, Vanasthalipuram, Shopping Complex, Rangareddy-500070. Telangana State and Published from 17-10-25, Plot No.H.No. 4-136/12, Turkayamjal Journalist Colony, Rangareddy501510, Telangana State. Editor: POLAGONI ALIVELU. PRGI No. TGTEL/25/A3190. Phone No: +91 7989151815